



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 15 నవంబర్ 2025 పేజీలు 05




రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై

## ఆధారపడి ఉంది

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా



మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు.

మిగితా..2లో

## దేశ పురోగతి కోసం కలిసి నడుద్దాం

**- ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

దేశ పురోగతి కోసం మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా కలిసి నడుద్దామని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేరా భారత్ ఐక్యత మార్చ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే,సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు,జిల్లా అధికారులు,యువజన సంఘాల ప్రతినిధులు,విద్యార్థులతో కలిసి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి సమీకృత కలెక్టరేట్ భవనం నుండి కొమురం భీం చౌరస్తా మీదుగా తిరిగి సమీకృత కలెక్టరేట్ భవనానికి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. - 2లో



గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పై

## ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ( మిగితా..2లో )

రెండు పడకల ఇండ్లలో

## మౌలిక వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్,నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదల కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండు పడకల ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం బోరిగాం గ్రామ శివారులో నిర్మాణాలు పూర్తి అయిన రెండు పడక గదుల ఇండ్లను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, విద్యుత్ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదల కొరకు ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఇండ్లలో విద్యుత్ సరఫరా, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మురుగు కాలువల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి ఇండ్లను ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఇండ్ల మధ్యలో ఉన్న ముళ్ళ పొదలను తొలగించాలని, నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరావు, గృహ నిర్మాణ శాఖ డి ఈ ఈ వేణుగోపాల్, రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, తహసిల్దార్ మధుకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ( మిగితా...2లో

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను

## సాధించే దిశగా ఉండాలి

**- విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు**
**- మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యం ఆహ్లాదంగా మారుతుంది - విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆహారాన్ని ఆస్వాదించిన జిల్లా ఎస్పీ - తల్లిదండ్రులకు వాహన నియమ నిబంధనలపై,రోడ్డు నియమాలపై ఆవశ్యకతను తెలియజేయాలి - ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోన పోలీసు సహాయాన్ని, పోలీసు అక్కను సంప్రదించాలి - చెడు అలవాట్లు, చెడు వ్యసనాలు భవిష్యత్తును నాశనం చేస్తాయని సూచన- ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్,నవం సూర్య మేజర్ న్యూస్**

జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు తమ సందేశాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి మొదటగా ఘన స్వాగతం పలికిన విద్యార్థులు, పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. ( మిగితా...2లో )

### గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**సిరికొండ, నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను రాయిగూడ గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని పలు సమస్యలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి వచ్చి పరిస్థితులు పరిశీలించాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెందూర్



లక్ష్మణ్‌రావు,గ్రామ పటేల్ పంద్రం హన్మంతరావు,మాజీ సర్పంచ్ జుగ్నక కృష్ణ, మహాజన్ సిడం మదన్, సిడం మనోహర్,సిడం అమృత్‌రావు,పెందూర్ జకేశ్, ఆత్రం హన్మంతరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంది - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2047 రైసింగ్ తెలంగాణ విజన్ లో పిల్లల పాత్ర అత్యంత కీలకమైనదని, రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. 0–18 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ పిల్లలుగా పరిగణించబడతారని, పిల్లలకు రాజ్యాంగం చట్టపరమైన హక్కులను కల్పించిందని, వీటిపై బాలలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమ ప్రతి హక్కును తెలుసుకోవాలని, దాడులు, వేధింపులను నిర్మూలించేందుకు సమాజం కట్టుబడి ఉండాలని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా, ధైర్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా "మా రోజు – మా హక్కు" నినాదంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టి చైతన్య పరచడం జరుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సంతకాల సేకరణ చేపట్టి, బాలల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి బాలలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ పురోగతి కోసం కలిసి నడుద్దాం

## - ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా సమీకృత కలెక్టరేట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు



మాట్లాడుతూ దేశ పురోగతి కోసం అందరం కలిసి నడుద్దామని తెలిపారు. వల్లభభాయ్ పటేల్ దేశం కోసం, దేశ ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేశారని, స్వాతంత్రోద్యమ పోరాటంలో తన వంతు పాత్ర పోషించి, స్వాతంత్రానంతరం దేశంలోని ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. వ్యూహాత్మక దృఢత్వం, విలీన సాధనం ద్వారా ఎన్నో రాజరిక రాజ్యాలను విజయవంతంగా ఏకం చేసి భారత దేశాన్ని ఒక సమగ్రమైన, స్థిరమైన దేశంగా మలిచారని తెలిపారు. ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించి దేశ ఆర్థిక రంగాన్ని సమిష్టిగా బలోపేతం చేద్దామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ తొలి హోం శాఖ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా ఎన్నో ఉన్నతమైన పదవులలో పని చేసి దేశ సమగ్ర అభివృద్ధిలో పాలుపంచుకున్నారని, వల్లభభాయ్ హయాంలో ఏర్పాటు అయిన సంస్థలు నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశ ఐక్యత, పటిష్టత, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేరా భారత్ కార్యక్రమం ఇంచార్జ్, జిల్లా యువ అధికారి శైలి బెల్లాల్, నోడల్ అధికారి రమాదేవి, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి అహ్మద్, జిల్లా అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను

# సాధించే దిశగా ఉండాలి

**- విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు**

**- మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యం ఆహ్లాదంగా మారుతుంది - విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆహారాన్ని ఆస్వాదించిన జిల్లా ఎస్పీ - తల్లిదండ్రులకు వాహన నియమ నిబంధనలపై,రోడ్డు నియమాలపై ఆవశ్యకతను తెలియజేయాలి - ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోన పోలీసు సహాయాన్ని, పోలీసు అక్కను సంప్రదించాలి- చెడు అలవాట్లు, చెడు వ్యసనాలు భవిష్యత్తును నాశనం చేస్తాయని సూచన- ఎస్పీ అఖిల్ మహాజన్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశానికి సుదీర్ఘ కాలం పాటుగా ప్రధానమంత్రిగా పనిచేసిన జవహర్ లాల్ నెహ్రూకి పిల్లల పట్ల ఉన్న మక్కువతో వ్యవహరిస్తున్న తీరును, పిల్లల హక్కులు, విద్య, సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి వారి జయంతిని, జాతీయ బాలల దినోత్సవంగా




జరుపుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కష్టపడి కృషి చేస్తూ ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవాలని, చెక్కరి ఉప్పు నూనె కలిగిన పదార్థాలను ఎక్కువగా తినడం వల్ల అనారోగ్య బారిన పడతారని విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. కళాశాల నందు పాఠశాలలను నందు ఎలాంటి సమస్యలున్న ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే డయల్ 100 ద్వారా లేదా పోలీస్ అక్క అనే కార్యక్రమంలో పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులకు వాహన నియమ నిబంధనలు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ సీట్ బెల్టు హెల్మెట్ ధరించి బయటకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని, వాటిపట్ల ఉన్న ఆవశ్యకతను తెలియజేయాలి అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవి భవిష్యత్తును నాశనం చేస్తాయని ఉత్తమ అలవాట్లతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. మహిళలు చిన్నారుల భద్రతకై జిల్లాలో పోలీసు వ్యవస్థ ప్రత్యేకంగా పోలీసు అక్కా అనే కార్యక్రమాల ద్వారా రక్షణ చర్యలను చేపడుతుందని తెలిపారు. పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రి ఫెస్ట్ అనే కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల తినుబండారాలను ఇష్టంతో ఆస్వాదించడం విద్యార్థులను ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది మూగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం పెద్దంపేట్ గ్రామపంచాయతీ



పరిధిలోని కొలాంగూడ గ్రామంలో మండల ప్రభుత్వ ఉద్యోగులచే సేకరించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం చలి తీవ్రత మరింత అధికంగా ఉన్నందున చలి ప్రభావిత ప్రాంతాలలో ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం ప్రభుత్వ ఉద్యోగులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. గ్రామంలోని 40 కుటుంబాల వారికి దుప్పట్లు అందజేయడం జరిగిందని, చలి తీవ్రత అధికంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో పి.వి.టి.జి.లకు 200కు పైగా ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంటి స్థలం కలిగి ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. గిరిజన పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో అంతర్గత రహదారులు, త్రాగునీటి సమస్య లేకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**వాంకిడి నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో వాంకిడి మండలంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తలు టపాకాయలు కాల్చి సందడి చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నవీన్ యాదవ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతోపాటు, రాబోయే రాజకీయ పరిణామాల్లో కాంగ్రెస్ బలోపేతానికి దోహదం చేస్తుందన్న నమ్మకాన్ని నేతలు వ్యక్తం చేశారు. "జై కాంగ్రెస్" నినాదాలతో మండల కేంద్రం మారుమోగింది. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు గణేష్, మాజీ ఉపసర్పంచ్ పేంటు, మండోకర్ దాదాజీ, శివాజీ, మండల ప్రచార కార్యదర్శి సమేల రమేష్, జాడి సోమ, మండోకర్ మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో హాజరై వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భాగంగా ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు వారం రోజులపాటు జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, వక్తృత్వ పోటీ, చిత్రలేఖనం, వ్యాసరచన, ధ్యానం, వ్యక్తిత్వ అభివృద్ధి, పాటలు, రంగోలి, మెహందీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని అన్ని హంగులతో పూర్తి సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉంచడం జరిగిందని, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయని, అభ్యాసకులు గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠకుల కొరకు దినపత్రికలు, వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఈ గ్రంథాలయం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, లైబ్రేరియన్లు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శనివారం 15 నవంబర్ 2025

## ఆకట్టుకున్న మార్టిన్ గ్రామర్ హై స్కూల్ నృత్యం

**నస్పూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మంచిర్యాల్ జిల్లా



కలెక్టరేట్ భవనంలో శుక్రవారం "నా రోజు నా హక్కు" అనె థిమ్ తో, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మార్టిన్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థినిల బృందం, తమ నృత్య ప్రదర్శనతో పలువురిని ఆకట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులను, అభినందిస్తూ మెమొంటోను అందజేశారు.

### నష్టపరిహారం కోరుతూ..
## కాలనీవాసులు వినతి పత్రం సమర్పణ

**రామకృష్ణాపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఆర్ కె - 4 గడ్డ శాంతినగర్ కాలనీ సమీపంలోని ఆర్కే ఓ సి ఫేస్ - 2 పనులు ప్రారంభం కోసం డిసెంబర్ 3 వ తేదీ రోజున ప్రజాభిప్రాయ సేకరణ ఉంది ఆర్కే ఓసి ఫేస్ - 1లో శాంతినగర్ కాలనీ వాసులు బాంబుల బ్లాస్టింగ్ కి కాలనీలో



ఇల్లుల గోడలు పగిలిపోయాయి కూలిపోయాయి దుమ్ము కి అనారోగ్య బారిన పడ్డారు కావున ఫేస్ -2 తో ఇబ్బంది పడకుండా మాకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లులకు నష్టపరిహారం ఇస్తే మేము ఇక్కడ నుండి వెళ్ళిపోతామని





మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఆర్డీవో, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, మందమర్రి సింగరేణి జి ఎం కి కాలనీవాసులు అందరి సంతకాలు సేకరించి దరఖాస్తు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మృతి

**లక్షెటిపేట, నవంబర్ 14 , సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపాలిటీలోని ఉత్కూర్ కు చెందిన చరణ్ మోతిలాల్ ( 36) అనే సంవత్సరాల వ్యక్తి గురువారం సాయంత్రం 6 గంటలకు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ గోపతి సురేష్ ఒక ప్రకటనలు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాజస్థాన్ కు చెందిన వాడు గత 15 సంవత్సరాల క్రితం లక్షెట్టిపేటకు వచ్చి ఇక్కడ వినాయకులను తయారు చేసి తన భార్య ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. మృతునికి తన భార్యకి అప్పుడప్పుడు కుటుంబంలో గొడవలు జరిగేవి. అదే క్రమంలో వినాయక చవితి పండుగ అయిన తర్వాత మృతుడు అతని భార్యతో గొడవ పడగా భార్య తన ముగ్గురు పిల్లల్ని మృతుడి దగ్గర వదిలేసి రాజస్థాన్ లోని వాళ్ల తల్లిగారింటికి వెళ్లిపోయింది. అప్పటినుండి మృతుడు దిగులు పడుతూ ఉండేవాడు భార్యకి ఫోన్ చేసి రావాలని చెప్పిన తను రాకపోవడంతో గతంలో రెండుసార్లు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశాడు. తాను ఎంత చెప్పినా రాకపోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని తమ్ముడు చరణ్ బికారాం ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా సాహస కృత్యాలు చేస్తున్న పిల్లలు

**ఖానాపూర్ రూరల్ నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

బాలల దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ కృష్ణవేణి హై స్కూల్ లో పిల్లలకు సాహస క్రీడల పట్ల అవగాహన కల్పించారు. పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈరోజు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సాహస క్రీడల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ... చిన్నప్పటినుండి పిల్లలకు సాహస క్రీడల పట్ల ఆసక్తి కలిగించి వారిని సాహస బాలలుగా రూపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, పిల్లలు సైతం ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు, మొత్తం ఐదు రకాలైన సాహస క్రీడలను నిర్వహించినట్లు, పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోగుల రమేష్ నోకియా అంజుమ్ దీనికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు..

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### - మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

మహిళలు, విద్యార్థినుల భద్రత, రక్షణ కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇన్చార్జి యస్.ఐ లు ఉషారాణి, హైమ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




విద్యార్థులకు ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, టీ సేఫ్ యాప్, షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కు మంచిర్యాల ఎసిపి ప్రకాష్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు సోషల్ మీడియాలో ఫేసుబుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వేదికలలో గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవడం వంటి వాటితో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినులు ఆకతాయిల వేధింపులకు గురైనప్పుడు, ఈవ్ టీజింగ్ లకు భయపడకుండా వెంటనే డైల్ 100కు లేదా షీ టీమ్ నంబర్కు ఫోన్ చేయాలని సూచించారు. వేధింపులను నిర్లక్ష్యం చేయకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. చిన్నపిల్లలు శరీర భాగాలపై ఎవరైనా అపరిచితులు అనుచితంగా తాకినప్పుడు లేదా ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించినప్పుడు అది బ్యాడ్ టచ్ అని గ్రహించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని వివరించారు.




విద్యార్థినులు, మహిళల భద్రత కోసం టీ సేఫ్ యాప్ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఉపయోగించే విధానం గురించి వివరించారు. షీ టీమ్ సేవలు, వాటి ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ, ఎప్పుడూ అందుబాటులో ఉండే రామగుండం షీ టీమ్ నంబర్ వాట్సప్ 6303923700, మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. మహిళా విద్యార్థుల రక్షణకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మీ రక్షణ మా బాధ్యత అన్నారు. విద్యార్థి పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను కోరారు. మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధ నలు పాటించడం ద్వారా ప్రమాదా లను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సారూప్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, శ్రీలత కానిస్టేబుల్ సతీష్, స్కూల్ సిబ్బంది, సుమారు 600 విద్యార్థులు పాల్గొన్నారు.

## గుజరాత్ లో సైబర్ మోసగాళ్లను పట్టుకున్న టౌన్ పోలీసులు

### - అభినందించిన ఎస్పీ

**కాగజ్నగర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ క్రైమ్ కేసు కు సంబంధించిన ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. తేదీ:19.08.2025 న కాగజనగర్ కు చెందిన గద్దల కిరణ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కాగజనగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయటం అయింది. సైబర్ క్రైమ్ నిందితులను పట్టుకునేందుకు కాఘజనగర్ టౌన్ ఎస్ఐ ప్రశాంత్ తో పోలీస్ ప్రత్యేక బృందం గుజరాత్ రాష్ట్రానికి పంపడమైనది. అక్కడ జరిగిన దర్యాప్తులో ముగ్గురు నిందితులను గుర్తించి, నిందితులను విడివిడిగా విచారించామని.

1) కడవల భవేశ్ సీదా భాయ్ (27 సంవత్సరాలు) నిందితుడు టైలరింగ్ పనిచేస్తూ అహ్మదాబాద్లో నివసిస్తున్న భవేశ్ను విచారించగా, తన వివరాలు ఆధార్/పాన్ సాయంతో ఐ డి ఎఫ్ బి ఒకటవ బ్యాంకులో కరెంట్ అకౌంట్ తెరిపించి, ఆ అకౌంట్ను రాథోడ్ రాహుల్ నిర్వహించేవాడని తెలిపాడు. అకౌంట్లో వచ్చిన మొత్తాలను చెక్ ద్వారా డ్రా చేసి రాహుల్కు అందజేస్తూ, ప్రతిసారి కమీషన్గా రూ. 3,000/-



పొందేవాడని ఒప్పుకున్నాడు. 30.04.2025 న రూ. 50,000/- తన అకౌంటులో జమ కాగా, మొత్తం రూ. 1,32,000/-ను రాహుల్కు ఇచ్చినట్లు తెలిపాడు. మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో స్థానిక పోలీసులు, తెలంగాణ పోలీసులతో కలిసి తమ ఇంటి వద్ద తనను పట్టుకున్నారని తెలిపాడు.

2) రాథోడ్ రాహుల్ హాజ భాయ్ (28 సంవత్సరాలు) -నిందితుడు కూలీ పనులు చేసుకునే రాహుల్ను విచారించగా, సాహు ప్రదీప్ సూచన మేరకు భవేశ్ చేత అకౌంట్ తెరవించి కమిషన్గా రూ. 9,000/- పొందినట్టు తెలిపాడు. అకౌంట్లో జమకాబడిన మొత్తాన్ని చెక్ ద్వారా డబ్బుగా తీసి సాహు ప్రదీప్కు అందజేసేవాడని ఒప్పుకున్నాడు. మధ్యాహ్నం 12:00 గంటలకు భవేశ్ ఇంటి వద్ద నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారని తెలిపాడు. తర్వాత మా బృందానికి సాహు ప్రదీప్ను చూపడానికి ముందుకు వచ్చి, అంబికా ఐస్ క్రీమ్ షాప్ వద్ద అతడిని గుర్తు చూపాడు.

3) సాహు ప్రదీప్ (21 సంవత్సరాలు)- నిందితుడు విద్యార్థి అయిన ప్రదీప్ను విచారించగా, అభిషేక్ సోలంకి సూచన మేరకు అకౌంట్లు తెప్పించి, వాటి ద్వారా జరిగే ట్రాన్సాక్షన్లపై కమిషన్ పొందుతున్నట్లు ఒప్పుకు న్నాడు. భవేశ్ మరియు రాహుల్ను ఈ విధంగా ప్రేరేపించి అకౌంట్లు తెరిపించాడని తెలిపాడు. గత కొంత కాలంగా ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తూ ఉన్నట్లు వెల్లడించాడు. ముగ్గురు నిందితుల నేర ఒప్పుదల అనంతరం సైబర్ నేరంలో ఉపయోగించిన బ్యాంక్ అకౌంట్లు, లావాదేవీల వివరాలు సేకరించి, కేసుకు సంబం ధించిన తదుపరి దర్యాప్తు జరుగుచున్నది. ఈ సైబర్ నేరస్తులను పట్టుకోవడంలో కృషిచేసిన కాగజ్నగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ఎస్ఐ ప్రశాంత్, డి4సి (డిస్టిక్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్సై తేజస్విని మరియు డి ఫోర్ సి టీమ్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఆన్లైన్, సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ కి గురి అయితే 1930 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వాహిదుద్దీన్, కాగజ్నగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, డి ఫోర్ సి ఇన్స్పెక్టర్ రవీందర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డి.ఫోర్.సి ఎస్.ఐ తేజస్విని పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బాలల దినోత్సవం వేడుకలు

**శ్రీరాంపూర్ నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ కార్యాలయంలోని స్థానిక సింగరేణి పాఠశాల సీసీసీ శ్రీరాంపూర్ ఏరియా యందు బాలల దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ విచ్చేసి బాలల దినోత్సవం సందర్భంగా



నిర్వహించిన ఆటల-పోటీలు, వ్యాసరచన, ఉపన్యాస వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని, మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, 10వ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అనంతరం జరిగిన ఫ్యాన్సీ డ్రెస్,





సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ / డి.వై.పీఎం ఎం. రాజేష్, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ఆసిఫాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత



పాఠశాలను సందర్శించి బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి శాంతి కపోతాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, తదనుగుణంగా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత చదువులకు పాఠశాల విద్య పునాది వంటిదని, పాఠశాలలలో విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని తెలిపారు. పాఠశాలలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ఖాళీ సమయంలో విద్యార్థులకు చదువు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గుర్రం రాజేష్ గౌడ్ తన సొంత ఖర్చుతో పాఠశాలలో బోర్, పింఛన్ తో కూడిన ప్రహరీతో పాటు విద్యార్థులకు సౌకర్యవంతంగా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో

# బాలల దినోత్సవ సంబరాలు

**బెల్లంపల్లి, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

నేటి బాలలే - రేపటి పౌరులు అంటూ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 14 శుక్రవారం బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్



స్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనాటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మండల విద్యాధికారి జాడి పోచయ్య అలాగే పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్ ,పాఠశాల ప్రిన్సిపాల్ యం.రాజ రమేష్ లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యాధికారి ప్రసంగిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలను వివిధ రంగాలలో తీసుకు వచ్చే విధంగా ఆలోశించాలని మరియు భావి భారత పౌరులుగా, ఉత్తములుగా ఉండాలని కోరారు.అలాగే పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ నెహ్రూ అవలంభించిన విధానాల వల్లే మన దేశం బాగా అభివృద్ధి చెందింది అని, ప్రతి ఒక్క విద్యార్థి నెహ్రూ జీవి తాన్ని ఆదర్శంగా తీసుకోని వారిమొక్క భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చి, దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కనువిందు చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో

# కాంగ్రెస్ ఘన విజయం పై సంబరాలు

**బేల, నవంబర్ 14, సూర్య మేజర్ :**

జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. అంతరాష్ట్ర రహదారి పై టపాసులు కాల్చి ఒక్కరికీ ఒక్కరు మిఠాయిలు తినిపించి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్ మాట్లాడుతూ జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్,బీజేపీ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాందాస్ నాక్లే, వామన్ వాంఖడే, సంజయ్ గుండావర్,ఘన్ శ్యామ్ గవాండే, అవినాష్, హేమంత్ పటేల్, శంకర్ భోక్రె,సాగర్, కన్నె రాజు, కరీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే మంచి పౌరులుగా ఎదగాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థి దశ నుండే మంచి పౌరులుగా ఎదిగితేనే సమాజాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండలం మన్నూర్ పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాలలో అంతర్భాగమైన ఆరోగ్య జాతర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించార ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు అంటే ఆయనకేంతో ఇష్టమని, విద్య సంస్థలు, పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రధాని ఉన్న సమయంలోనే ప్రారంభం



అయ్యామని, ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల ద్వారా అన్ని అంశాలపై వారంలో రోజుకు ఒక అంశం చొప్పున అవగాహన కల్పిస్తున్నామని, విద్యార్థులు వారి తల్లి దండ్రుల్లో మార్పులు రావడం జరిగిందన్నారు. ఈ రోజుతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సంవత్సరం పూర్తి చేసుకున్నామని,ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పదవతరగతి లో టాప్ 10 విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉన్నత స్థాయి విద్య సంస్థల్లో సీట్ ఫ్రీ గా లభిస్తుందని అన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామంలో మెడికల్ షాప్ మంజూరుకు స్వయం సహాయక సంఘాల ను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని డిఆర్డీఓ ఆదేశించారు.అంతకుముందు ఉపాధి హామీ(జల్ సంచయ్ జన్ బాగిదారి) పథకం అమలులో భాగంగా న్యూట్రీ గార్డెన్,రోవాటర్ ప్లాంట్ ప్రారంభించి కలెక్టర్ మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి సునీత,ఎంపీడీవో,ఏంఈఓ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ముధోల్ లో ఉగ్రవాద దాడికి

# కొవ్వొత్తుల ర్యాలీ

**ముధోల్,14నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన దేశ పౌరులకు నిరసనగా నియోజకవర్గ బీసీ జేఏసీ కన్వీనర్ రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రమైన ముధోల్ లోని స్థానిక గాంధీ చౌక్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులను ర్యాలీని చేపట్టి ఉగ్రవాదాన్ని అంతమందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన పౌరుల ఆత్మకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మౌనం పాటించారు. దాడులు చేసిన ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య, విడిసి అధ్యక్షులు విటల్, సభ్యులు వెంకటేష్, దశరథ్, కోరిపోతన్న, శ్రీనివాస్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ముధోల్ లో కాంగ్రెస్ సంబరాలు

**ముధోల్: 14నవంబర్,సూర్య మేజర్ న్యూస్**




హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ చౌరస్తాలో టపాకాయలు పేలిచారు. ఆనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీని జూబ్లీహిల్స్ లో భారీ మెజారిటీతో గెలిపించాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తెలంగాణ మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేంనాథ్ రేడ్డి, కిషన్ పతంగి, కిషన్ పటేల్,రావుల శ్రీనివాస్,దిగంబర్,అజీజ్, నగేష్, నజీమ్,సందూరు యాదవ్ , ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల,నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహం, రక్తపోటు లను నియంత్రించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన మధుమేహం, రక్తపోటు పరీక్షల కార్యక్రమానికి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? అనిత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, వైద్యాధికారులతో కలిసి హాజరై మొదటగా పరీక్షలు చేసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "ఆరోగ్యసిరికి సరైన జీవనశైలి" అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు వైద్య-ఆరోగ్యశాఖ తరపున మధుమేహ నివారణ చికిత్సల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు చేయడం, చికిత్స అందించడం, డయాబెటిస్ వెల్ బీయింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధుమేహ వ్యాధి శరీర భాగాలను దెబ్బతీస్తుందని, దేశంలో డయాబెటిస్ ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తుందని, మధుమేహం అంటే రక్తంలో గ్లూకోజ్ శాతం సాధారణం కంటే అధికంగా ఉండటం, మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే కీలకమైన అవయవాలు దెబ్బతింటాయని, చికిత్సతో పాటు నివారించడం ముఖ్యమని తెలిపారు. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం, ఉత్పత్తి అయిన ఇన్సులిన్ నిరుపయోగంగా మారడం వలన మధుమేహ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. వయోజనులలో ఎక్కువగా కనిపిస్తుందని, అనారోగ్యకర ఆహార అలవాట్లు, ఆధునిక జీవనశైలి, అధిక స్థాయిలో కొవ్వు, ఆమ్లాలు, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మద్యపానం తీసుకోవడం వలన కాలేయం, ప్లీహం ప్రభావితమై పనితీరు మందగిస్తుందని, తద్వారా మధుమేహం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 వేల 430 మందిలో మధుమేహాన్ని గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని, జిల్లాలో 30 సం.లు పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని, లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేసుకొని మందులు వాడటం వలన నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 92 మంది అధికారులు, సిబ్బంది మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. అప్పాల ప్రసాద్, ప్రోగ్రాం ఇన్చార్జ్ లింగారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భైంసా మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఠాకూర్ పూజ నియామకం

**భైంసా టౌన్,నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణానికి చెందిన ఠాకూర్ పూజాను నిర్మల్ జిల్లా భైంసా మండల మహిళా అధ్యక్షురాలుగా ఎంపిక చేసినట్లు నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని తెలిపారు. ఈ సందర్భంగా పూజకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పూజ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల అధ్యక్షురాలు చిట్యాల కమల,భైంసా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలాబాయి, తదితరులు ఉన్నారు.

# 17వ రాష్ట్ర మహాసభలను

## విజయవంతం చేయండి - సిఐటియు

**రామకృష్ణాపూర్, నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రామకృష్ణాపూర్ కార్యాలయంలో 17వ రాష్ట్ర యూనియన్ మహాసభల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, యూనియన్ జనరల్ సెక్రటరీ మందార నరసింహారావు హాజరయ్యారు ఈ సమావేశంలో హాజరైన నాయకులు మాట్లాడుతూ.. మందమర్రిలో యువ కార్మికులు ఎక్కువగా యూనియన్ లో చేరుతున్నారని వారిని మరింత ఉత్తేజిత చేయడం ఆనుబంధంగా యూనియన్ రాష్ట్ర మహాసభలను మందమర్రిలో ఈనెల 30న జరుపుతున్నామని కార్మికులందరూ పెద్ద ఎత్తున ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో సొంతింటి కల తో పాటు ఇతర అనేక సమస్యల పైన కార్మికులందరికీ అవగాహన కల్పిస్తూ పోరాటాలు చేస్తున్నామని అన్ని యూనియన్లను ఐక్యం చేసి పలు ఐక్య పోరాటాలను నిర్వహిస్తున్నామని తెలిపారు ఐక్య పోరాటాలకు కేంద్ర బిందువుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ సింగరేణిలో గుర్తింపు ఉన్నదని చివరకు సైతం సిఐటియు ముఖ్యపాత్ర పోషిస్తున్నదని గతంలో వేసి బోర్డు ఒప్పందంలోని తప్పులను ఎత్తిచూపి మూడు రోజుల సమ్మె చేయించి మూడు ఇంక్రిమెంట్లను సైతం ఇప్పించగలత యూనియన్కు ఉన్నదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ యొక్క మహాసభలలో సింగరేణి పరిరక్షణకు అనేక తీర్మానాలు చేయనున్నామని భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలను సైతం కలుపుకొని మరిన్ని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయిన కూడా యువ కార్మికులు పెద్ద ఎత్తున యూత్ చేస్తున్న పలు అవగాహన కార్యక్రమాలను శిక్షణ తరగతులను వినియోగించుకుంటూ చైతన్యవంతులుగా తయారవుతున్నారు ప్రతి సమస్యపై అవగాహన పెంచుకునేలా చేస్తున్న కార్యక్రమాలను చూసి పెద్ద ఎత్తున యువత చేరుతూ యూనియన్ను బలోపేతం చేస్తున్నారని ఈ యొక్క మహాసభలతో మరింత ఉత్తేజితం కానున్నారని తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట స్వామి, అల్లి రాజేందర్ తో పాటు ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య రామగిరి రామస్వామి, ఆర్జీవన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, మందమర్రి ఏరియా ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## రోడ్డు కు గుంతలను పూడ్చిన డ్రైవర్లు

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గిన్నెదారి డ్రైవర్ ల సంఘం ఆధ్వర్యంలో గిన్నె దారి నుండి పంగిడి మాదార, దాంతన్ పల్లి వరకు 16కిలోమీటర్లు ఇటీవల కురిసిన భారీ



వర్షలకు గుంతలు పడ్డ రోడ్డు కు శ్రమ ధనం చేశారు. గుంతలు ఏర్పడిన దాంట్లో ట్రాక్టర్లతో మట్టిని పూడ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు చేయలేని పనిని వాహనదారులు చేయడంతో వారిని గ్రామస్తులు అభినందించారు. శ్రమదానం చేసిన వారిలో ఆత్రం యశ్వంత్, మడావి సీతరం,సాయికుమార్,ఆటో, బోలోరో, ట్రాక్టర్ డ్రైవర్ తదితరులు ఉన్నారు.

## వేదిక్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సోన్, నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని జాఫ్రాపూర్ గ్రామంలో గల వేదిక్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ హాజరయ్యారు. ఆయన జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ప్రధానోపాధ్యాయుడు లింగయ్య ఎంఈఓ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగయ్య , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూట్రి గార్డెన్ ను ప్రారంభించిన ఎంపీడీఓ

**సిరికొండ, నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం న్యూట్రి గార్డెన్ ను ఎంపీడీఓ ముహమ్మద్ రయీస్ ఉల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం, పద్ధతిగల తోటల సాగు పై అవగాహన కల్పించడంలో ఇది గొప్ప అవకాశమని తెలిపారు. న్యూట్రి గార్డెన్ ద్వారా పాఠశాల పిల్లలు ప్రకృతి, పోషకాహార విలువలను ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీల్, ఎంపీఓ సంతోష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ విజయం ప్రజా పాలనకు సంకేతం

**కడెం, నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల మెజారిటీ తో గెలవడం పై కాంగ్రెస్ నాయకులు కడెం లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడెం పట్టణం లో టపాకాయలు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంకి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్ మరియు జిల్లాకాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ , కాంగ్రెస్ రెండు సంవత్సరాల అభివృద్ధి , బిఆర్ఎస్ పదేండ్ల పాలన కి జరిగిన ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్లు ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంకె పట్టం కట్టారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తి కారంగా ఉన్నారు అని తెలుపుటకు ఈ ఎన్నిక విజయం ఒక ఉదాహరణ అని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన వారికి ఈ గెలుపు ఒక గుణపాఠం అని అన్నారు. బీజేపీ పార్టీ నేతలు, కేంద్ర మంత్రులు ప్రచారం చేసినా కూడా కనీసం డిపాజిట్ లు కూడా దక్కలేదని, ఇక పై కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తే ఊరుకొనేది లేదని అన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేస్తూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులునాయకులు సత్య నారాయణ,కచిన్నయ్య, రఫిక్ ,బబ్లు ,టీ రమేష్ ,టీ గంగాధర్, ఇస్రు, పటేల్ వెంకటి ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎఐటియుసి మండల సభ

**ఇచ్చోడ ,సూర్య మేజర్ న్యూస్**

కార్మికుల సంక్షేమం కోసం ,కార్మికుల చట్టాల కోసం దేశములో పోరాడుతున్న కార్మిక ఏకైక సంఘం తమదే అని ఏఐటీయూసీ తెలంగాణ




రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు శుక్రవారం రోజున ఇచ్చోడ మండల ఏఐటిసి మండల సభ జరిగింది ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న విలాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో కేంద్రంలో మెజార్టీ పార్లమెంట్ సభ్యులు ధనికులే ఉన్నందున, కార్మికుల చట్టాల గురించి బిజెపి ప్రభుత్వం ఆలోచించడం లేదని ఆయన విమర్శించారు .గతంలో యూపీఏ కేంద్ర ప్రభుత్వం హయంలో కమ్యూనిస్టు మద్దతు ఉన్నందున అడవి హక్కుల చట్టం,ఉపాధి హామీ పథకం లాంటి ఎన్నో కార్మిక చట్టాలను రావడానికి కమ్యూనిస్టు పాత్ర కీలకమని ఆయన అన్నారు బడుగు ,బలహీన వర్గాలకు, కార్మికులకు కమ్యూనిస్టులే అండ ఉంటుందని రాబోయే రోజులలో బిజెపి కి ప్రత్యామ్యంగా కమ్యూనిస్టు పార్టీ ఎదుగుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ఏఐటిసి కార్యదర్శి రాజు, భారత కమ్యూనిస్టు పార్టీ అదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సీర్ర దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలలో తమ పార్టీ పోటీ చేస్తున్నాడని ,ప్రజల అండగా ఉండాలని వారు కోరారు. ప్రజలకు ఎక్కడ ,ఏ సమస్య వచ్చినా కమ్యూనిస్టులు అండగా ఉంటారని వారు పేర్కొన్నారు .ఈ సమావేశంలో ఇచ్చాడ మండలం ఏఐటీయూసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కార్యదర్శిగా కల్లేపల్లి గంగయ్య, మండల అధ్యక్షుడిగా మేడిపట్ల వెంకటేశ్వర్లు , కోశాధికారిగా రాజేందర్ తోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ కార్మికులు అంగన్వాడి వర్కర్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మనాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ

**పెంచికల్పేట్ ,నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్పేట్ మండలంలోని శుక్రవారం ఉదయం మండలం లోని చెడ్వాయి మరియు బొంబాయి గూడ గ్రామపంచాయతి భవనాల నిర్మాణానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సి దండే విఠల్ ముఖ్య అతిథి గా విచ్చేసి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన భవనాలను త్వరగా పూర్తి చేసి రాబోయే నూతన సర్పంచ్ లకు అందిచ్చేంచేలా చూడాలన్నారు, త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతుందని సిద్ధంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ అర్బర్ట్, ఎం ఈ ఓ రమేష్ బాబు స్థానిక నాయకులు సముద్రాల రాజన్న, చౌదరి శ్రీనివాస్, నాయకులు మరియు గ్రామ పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

